క్లుప్తంగా

హెల్పింగ్ హ్యాండ్స్ ఔదార్యం



జశ్వంత్ కుటుంబసభ్యులకు సాయం అందిస్తున్న సంస్థ సభ్యులు

కవిటి: ఇచ్ఛాపురం మండలం సన్యాసిపుట్టుగ కేంద్రంగా పనిచేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు కవిటి మండలం కె.కొత్తూరుకు చెందిన నీలగిరి జశ్వంత్ అత్యవసర ఆపరేషన్ ఖర్చులకు రూ.10 వేలు సాయం అందించారు. జశ్వంత్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపదలో ఆదుకుంటున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులను రిటైర్డ్ ఉపాధ్యాయుడు దున్న లచ్చయ్య అభినందించారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి రాము

సోంపేట: మహిళా చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలని సోంపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాము అన్నారు. మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సోంపేట సామాజిక ఆస్పత్రిలో వైద్యసిబ్బందికి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలతో కలిగే నష్టాలను అందరికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆస్పత్రి వైద్యుడు తుంగాన వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల మార్పు



స్తంభాల మార్పును పరిశీలిస్తున్న చైర్మన్ గిరిబాబు, తదితరులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని పురుషోత్తపురంలో శుక్రవారం విద్యుత్ స్తంభాలు మార్పు చేశారు. ఇటీవల విద్యుత్ స్తంభాల సమస్యలను మంత్రి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో వాటి స్థానంలో కొత్తవి వేశారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సుజాత బల్లయ్య, 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న నాయకులు

మందస: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కోనారి మోహనరావు డిమాండ్ చేశారు. మందస పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. డాక్టర్ కె.రమాప్రభను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆర్.దిలీప్‌కుమార్, డి.భాస్కరరావు, పి.అప్పలస్వామి, ఎస్.వల్లభ పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు



తనిఖీలు చేస్తున్న కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ చెంచెలు వినియోగిస్తే చర్యలు తప్పవని కమిషనర్ ఎస్.రమేష్ హెచ్చరించారు. శుక్రవారం ఇచ్ఛాపురంలోని పలు దుకాణాల్లో తనిఖీ చేపట్టారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సామగ్రి కలిగి ఉన్న దుకాణదారులకు రూ.900 జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌చార్జి ఉపేంద్ర, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడికి సత్కారం



అన్వేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: శ్రీకాకుళం క్రిస్టియన్ మైనారిటి సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన ప్రత్తి అన్వేష్‌ను క్రిస్టియన్ సోదరులంతా ఘనంగా సత్కరించారు. జిల్లా కేంద్రంలో ఏపీ స్టేట్ ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ప్రతాప్‌సిన్హా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ జిల్లా చైర్మన్ బిషప్ డి.వి.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ముమ్మరం



కోటబొమ్మాళి: పాకివలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ దువ్వాడ వాణి



ఇచ్ఛాపురం: న్యాయవాదులకు బ్యాలెట్ నమూనా కరపత్రాలు అందజేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ పిరియా విజయ



నందిగాం: నమూనా బ్యాలెట్ చూపుతున్న పేరాడ తిలక్, నర్తు రామారావు తదితరులు



సోంపేట: న్యాయవాదులతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్



కోటబొమ్మాళి: మహసాహెబ్‌పేటలో ప్రచారం చేస్తున్న కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరావు



కాశీబుగ్గ: 30వ వార్డులో ప్రచారం చేస్తున్న కొవ్వూరు వినోద్, నాయకులు



పలాస: రెంటికోట సచివాలయంలో ఉద్యోగులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు



టెక్కలి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ దువ్వాడ వాణి



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కంచిలి: సచివాలయ ఉద్యోగులకు కరపత్రాలు అందిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కోటబొమ్మాళి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ, శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారాలు ఊపందుకున్నాయి. వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ కోటబొమ్మాళి మండలం కురుడు పంచాయతీ పాకివలసలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ తదితరులు శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. మహసాహెబ్‌పేట, సింహాద్రిపురం, పట్టుపురం, సోమనాథపురం, గంగరాం, రేగులపాడులో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరావు, సర్పంచ్‌లు మెట్ట ఈశ్వరమ్మ, బొడ్డు వెంకటరావు, బొడ్డు చెంచు, బొడ్డు అప్పన్న, ఆర్.మల్లయ్య, బమ్మిడి శ్రీనివాస్, తర్ర కామినాయుడు, సింగూరు నారాయణరావు తదితరులు ప్రచారం నిర్వహించారు.

ఇచ్ఛాపురం: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతుగా నిలవాలని జిల్లాపరిషత్ చైర్మన్ పిరియా విజయ న్యాయవాదులను కోరారు. ఇచ్ఛాపురం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బార్ అసోషియేషన్ ప్రతినిధులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు పిలక రాజలక్ష్మి, ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, కౌన్సిలర్ బి.జగన్, ప్రకాశరావు పట్నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.సీతయ్య, నాగరాజు పాత్రో, న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 30వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొవ్వూరు వినోద్‌కుమార్ కోరారు. పలాస 30వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సోమలపూరి రామకృష్ణ, డొక్కరి నాగరాజు, డొక్కరి దానయ్య, తోట సోమేష్, చలపాకుల గణేష్, బొమ్మాళి రామారావు, జనార్దన, చంటి పాల్గొన్నారు.

సోంపేట: వైఎస్సార్ సీపీ మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సోంపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులను కోరారు. శుక్రవారం సోంపేట కోర్టు సముదాయంలో న్యాయవాదులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం కృషిచేస్తున్నారని, పట్టభద్రులంతా ఏకతాటిపై నిలబడి సుధాకర్ గెలుపునకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు బతకల మోహనరావు, శిలగాన భాస్కరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పలాస: పలాస మండలం రెంటికోట, బంటుకొత్తూరు, గరుడఖండి తదితర గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం వైఎస్సార్ సీపీ మద్దతుతో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు, సర్పంచులు ఉంగ సాయికృష్ణ, దువ్వాడ రవి, కొర్ల సంతోష్, చింతాడ మాధవరావు, మచ్చ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



మందస: భేతాళపురంలో ప్రచారం చేపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సంతబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ తరఫున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నర్తు రామారావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి కోరారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలను ఎమ్మెల్సీ అభ్యర్థి రామారావు కలిశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రామకష్ణ, ఎస్.భీమారావు, కె.సతీష్, ఎం.భాస్కర్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, ఎస్.వీరాస్వామి, కొన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: సీతంరాజు సుధాకర్, నర్తు రామారావులకు ఓటు వేసి ఎమ్మెల్సీలుగా గెలిపించాలని టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి అన్నారు. పోలవరం, లింగాలవలస, తిర్లంగి, మేఘవరం సచివాలయాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో టెక్కలి ఎంపీపీ అట్ల సరోజినమ్మ, లింగాలవలస సర్పంచ్ ఎస్.లక్ష్మి, మండల అధ్యక్షుడు బి.హరి, బొప్పాయిపురం సర్పంచ్ మోహన్ రెడ్డి, కమన్న, జీవన్, నాగల్ల శంకర్, ఎంపిటీసీలు బి.కూర్మారావు, ఎస్.ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: ఉపాధ్యాయినికి కరపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని కోరుతూ మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఈదుపురం పంచాయతీలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జి ఆసి పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానంద రెడ్డి, సర్పంచులు నర్తు ప్రసాద్‌యాదవ్, ఎంపీటీసీ ఆసి మందాకిని, నీలాపు సారథి, మాజీ ఎంపీపీ కె.మోహన్‌రావు, జెడ్పీటీసీ దక్కత నూకయ్య, ఉప్పాడ రాజారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, ఇసురు తులసీరామ్, లోపింటి దీనబంధు, కాళ్లనారాయణ, దుర్గాసి బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి కంచిలిలో గ్రాడ్యుయేట్లు, ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ నేతలు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవ పాత్రో, దుర్గాసి ధర్మారావు, యారడి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మందస: సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఉద్దానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మామిడి సింహాద్రి, తిమ్మల కృష్ణారావు, ఎంపీటీసీ సూరాడ వాసు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు బత్తిని లక్ష్మణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు తదితరులు

కాశీబుగ్గ: బీజేపీ మద్దతు అభ్యర్థి పి.వి.ఎస్.మాధవ్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పార్టీ నాయకులు కొర్రాయి బాలకృష్ణ యాదవ్ కోరారు. కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కరపత్రాలు పంచిపెట్టారు.

నందిగాం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ తరఫున పోటీచేస్తున్న నర్తు రామారావు గెలుపునకు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు సహకరించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. శుక్రవారం నందిగాంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, కురమాన బాలకృష్ణారావు, సర్లాన బైరాగి, మడపాల సంజీవరావు, అంబోడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనను ప్రజలకు వివరించండి



సైలాడలో సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

నందిగాం/కోటబొమ్మాళి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు చేసిన మంచిని గ్రామాల్లో అందరికీ వివరించాలని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నందిగాం మండలం సైలాడ, శివరాంపురం, పెద్దబాణాపురం సచివాలయాల పరిధిలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా శివరాంపురం, సైలాడ, కవిటి అగ్రహారం, పెద్దబాణాపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్లను, సచివాలయ ఉద్యోగులను కలిసి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జగనన్న సచివాలయ కన్వీనర్ల చైర్మన్ జడ్యాడ జయరాం, ఎంపీటీసీ పిన్నింటి జయరాం, నాయకులు దానయ్య, తాతయ్య, తమిరె ఫల్గుణరావు, తమిరె బలరాం, మాదిన గోపాలకృష్ణ, బాలక మధు, కణితి నారాయణమూర్తి, కింతల ధర్మారావు, సైలాడ లావన్న, పైల రమేష్‌నాయుడు, మళ్ల సీతారాం, దీర్ఘాసి కృష్ణారావు, ఇప్పిలి ప్రసాద్, దట్టి శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

దంత గ్రామంలో..

అనంతరం కోటబొమ్మాళి మండలం దంత గ్రామంలో గృహసారథులతో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, సర్పంచ్‌లు గొండు చాందిని, సుంకరి జనార్దన, అల్లు కళ్యాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యుడు చల్ల చిరంజీవి, కొత్తమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యుడు బి.గోవిందరావు, కన్వీనర్లు చల్ల తిరుపతిరావు, వి.కుమార్, వెలమల హరిబాబు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



సాయం అందిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు ఉదయపురం ఎస్సీ వీధికి చెందిన చల్లా మల్లేశ్వరరావు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి శుక్రవారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోనెల రాము, బూత్ కన్వీనర్ బోనెల గణపతిరావు, సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి వైకుంతరావు, నాయకులు కొన్న బైరాగి, కొన్న అప్పలస్వామి, బోనెల అప్పలస్వామి, తలగాన ఎర్రయ్య, బోసి బాలరాజు, వలంటీర్లు రాము, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ మాత్రల పంపిణీ



ఎంపీడీఓ, ఎంఈఓలకు ట్యాబ్లెట్లు అందిస్తున్న ధనలక్ష్మి

ఇచ్ఛాపురం రూరల్: విద్యార్థుల్లో నులిపురుగుల నివారణకు ఉపాధ్యాయులు సహకరించాలని ఎంపీడీఓ కె.రామారావు, మండల విద్యాశాఖాధికారి కూర్మనాయకులు అన్నారు. మండలంలో అన్ని పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రల్ని హెల్త్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఎస్.ధనలక్ష్మి శుక్రవారం ఎంపీడీఓ, ఎంఈఓలకు అందజేశారు. వీటిని ఆయా పాఠశాలలకు సీఆర్‌పీల ద్వారా పంపిణీ చేశారు. ఈ నెల 14న డీ వార్మింగ్ డే రోజున హెల్త్ డిపార్ట్‌మెంట్ సహకారంతో విద్యార్థులతో మాత్రలు మింగించాలని కోరారు.

- ఇచ్ఛాపురం: నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా మున్సిపాలిటీలోని చిన్నారులకు శనివారం నుంచి డీవార్మింగ్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ హెల్త్ సెక్రటరీలకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు.

జోర్డాన్‌లో ఉద్దాన వాసి మృతి

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని పెద్దవంక గ్రామానికి చెందిన వలస కూలీ బత్తిని రాజు(47) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన 10 నెలల క్రితం జోర్డాన్ దేశానికి వలస వెళ్లి ఇఫ్కో కంపెనీలో సీనియర్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతి చెందిన విషయం గురువారం తెలియడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. భర్త మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావాలని భార్య రోహిణి కోరారు. మృతునికి తల్లి పార్వతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి వేతనాల సమస్య



సిబ్బందితో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

కవిటి: జిల్లా పరిషత్ పరిధిలోని 38 సీపీడబ్ల్యూ స్కీంలలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. శుక్రవారం కవిటిలో ఆ శాఖ సిబ్బందిని కలిసి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, నీలాచలం తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం

ఇచ్ఛాపురం: మాదక ద్రవ్యాలతో జీవితం నాశనమవుతుందని ఎస్ఈబీ ఎస్ఐ గురుమూర్తి అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌తో ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రబీన్ కుమార్ పాఢీ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

40 మందికి కంటి పరీక్షలు



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యసహాయకుడు శివ

కంచిలి: పోలేరు గ్రామంలో హెల్పేజ్ ఇండియా సౌజన్యంతో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 40 మందిని పరీక్షించి 8 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో నేత్ర వైద్యసహాయకుడు ఆర్.శివ, సర్పంచ్ బల్ల చారులతదేవి, వైఎస్సార్ సీపీ నేతలు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కంచిలి: మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని, అది ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమవుతుందని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గోకర్ణపురం సర్పంచ్ యారడి ఆనందరావు అన్నారు. శుక్రవారం గోకర్ణపురంలో జిల్లేడు కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్ యాంకర్ యశోద, ఎం.టి.సత్యనారాయణ, మండల యాంకర్ శివానంద్, లోహిదాసు, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణకు ఆహ్వానం

కాశీబుగ్గ: పీఎంకేవై ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పించేందుకు షార్ట్‌టర్మ్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పలాస ఐటీఐ ప్రిన్సిపాల్ పైల జవహర్ ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్, ఆటోమోటివ్ అసెంబ్లీ టెక్నీషియన్ కస్టమైడ్, అసిస్టెంట్ బార్ బెండర్ స్టీల్‌ఫిక్సిడ్ కస్టమైజ్డ్ కోర్సులకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టెన్త్ సర్టిఫికెట్, బ్యాంక్ ఖాతా పుస్తకం, రెండు ఫొటోలు, ఆధార్‌కార్డుతో హాజరుకావాలన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం



కవిటి: ముత్యాలపేటలో సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సిబ్బంది

మహిళ అభ్యున్నతికి కృషి చేసిన భారతీయ సంఘ సంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శమని వక్తలు కొనియాడారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పలు విద్యాసంస్థల్లో ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



సోంపేట: సోంపేటలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జైభీమ్ సేన సంఘ ప్రతినిధులు



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గురుకులంలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



ఇచ్ఛాపురం రూరల్: ముచ్చింద్ర పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులు